
CARING FOR THOSE WHO FEED THE NATION
CSA
SINCE 2004
GRAMEEN ACADEMY
LEARNING FOR TRANSFORMATION

# వరి సాగుకి ఎల్ నినో ?

# చినుకు పడలే..
# మొలకలు రాలే...

- ఆందోళనలో పత్తి రైతులు
- తొలుత కొద్దిపాటి వర్షా లు కురవడంతో పత్తి విత్తనాలు నాటిన రైతులు
- జులై మొదటి వారంలోగా పత్తి గింజలు నాటుకోవచ్చు


వర్షం కోసం ఎదురు ఆశగా చూస్తున్న పత్తి రైతు

**మహబూబాబాద్, వెలుగు:** మృగశిర కార్తె ప్రారంభంలో అక్కడక్కడ కురిసిన కొద్దిపాటి వానలకు జిల్లాలో పలువురు రైతులు పత్తి విత్తనాలు వేశారు. తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో విత్తనాలు మొలకెత్తకపోవడం, మొలకలు వచ్చినా ఎండిపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. బోర్ల నీటితో తడులు కడుతున్నా నీరు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలవనరులు అందుబాటులో ఉన్న రైతులే ముందస్తుగా పత్తి సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

**5.13 లక్షల ఎకరాల్లో సాగు అంచనా**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,13,289 ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని అంచనా. మహబూబాబాద్ జిల్లాలో 84,854 ఎకరాల్లో సాగు లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 5,053 ఎకరాల్లో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడం, ఎదుగుదల సరిగా లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. కొందరు డ్రిప్, మరికొందరు బోర్ల నీటితో మొక్కలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. జూన్ ప్రారంభం నుంచి జూలై మొదటి వారం వరకు పత్తి విత్తనాలు విత్తేందుకు అనుకూల సమయమని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆలస్యంగా విత్తితే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

**లోటు వర్షపాతం**

జూన్ చివరి వరకు ఉమ్మడి వరంగల్ జి[...] సాధారణం కంటే తక్కువ వర్షం ఉండగా.. మహ[...]బాబాద్‌లో 52 మిమీ., హనుమకొండలో 77 మి[...] వరంగల్‌లో 62 మి.మీ., జయశంకర్ భూపా[...]లో 7 మి.మీ., జనగామలో 46 మి.మీ. నమోదై[...] ములుగు జిల్లాలో మాత్రమే సాధారణ వర్ష[...] నమోదైంది. పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ. [...] నుంచి రూ.950 వరకు ఉండగా, అంతర్‌పం[...] కంది, మినుములు వేయడం [...]

**నాలుగు ఎకరాల్లో పత్తి నాటాను**

2ఎకరాల్లో పత్తి పంట[...]



# వరికి 'నో'!

## నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మారుతున్న సాగు చిత్రం

**సగానికి పడిపోనున్న వరి..**

గత కొన్నేండ్లుగా రికార్డు స్థాయిలో వరి పండించిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈసారి పరిస్థితి తలకిందులైంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు అంటే వరి అన్నట్లుగా పరిస్థితి ఉంది. అన్ని పంటలు కలిపి 22.10లక్షల ఎకరాల్లో సాగవుతున్నట్టు అధికారులు అంచనా. ఇందులో ఒక్క వరి మాత్రమే 11 లక్షల ఎకరాలకు పైగా సాగవుతుంది. ప్రతి సీజన్లోనూ ధాన్యం 30 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 35 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వస్తుంది. దీని తర్వాత పత్తి 7 లక్షల ఎకరాలకుపైగా సాగు చేస్తుండగా, మిగతా 2 నుంచి 3 లక్షల ఎకరాల్లో ఇతర పంటలు కంది, పెసర, మినుములు, మిర్చి, జొన్నలు, కూరగాయలు, పండ్ల తోటలు వంటివి సాగు చేస్తారు.

**30 వేల ఎకరాలకు పడిపోయిన 'బత్తాయి'**

ఉమ్మడి జిల్లాకే మంచి గుర్తింపు తెచ్చిన బత్తాయి సాగు పూర్తిగా తగ్గిపోయింది. ఐదారేండ్ల కింద 1.50 లక్షలకు పైగా ఎకరాల్లో సాగు చేయగా, ప్రస్తుతానికి 30వేల ఎకరాలకు చేరింది. నిమ్మ తోటల పరిస్థితి దాదాపు అంతే. అసలే ఈసారి కరువు పరిస్థితులు స్పష్టంగా కన్పిస్తుండగా, మళ్లీ వరి పంటనే నమ్ముకుంటే నష్టపోతామని రైతులు భావిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి సాగు విస్తీర్ణం ఈసారి సగానికి పడిపోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, నాగార్జున సాగర్, మూసి వంటి ప్రాజెక్టుల కింద నీటి విడుదలపై స్పష్టత లేకపోవడం[...]

**పత్తి, మిరప సాగుపై దృష్టి**

వరి తర్వాత పత్తి, మిరప పంటలకు డిమాండ్ ఉండటం, తక్కువ నీటితో సాగు చేసే అవకాశం ఉండటంతో వీటి వైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపుతున్నారు. గత ఖరీఫ్ సీజన్ లో సూర్యాపేట జిల్లాలో 9లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఈసారి ఇప్పటివరకు 74,701 ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటగా, నల్గొండ జిల్లాలో మాత్రం 5.57 లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, హుజుర్‌నగర్ బెల్టులో పత్తి విత్తనాలు నాటేందుకు రైతులు సిద్ధమయ్యారు. మిరప నారు మడులు కూడా ముమ్మరంగా పోస్తున్నారు. మరోవైపు ఎల్ నినో ఎఫెక్ట్ కారణంగా వర్షాలు ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేసి రిస్క్ తీసుకోవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆరుతడి పంటలు పండించాలని పలు సూచనలు చేస్తున్నారు.


velugu.com/c/80367500

## ఎండుతున్న వరి



**శంకరపట్నం:** ఎండుతున్న ఈ వరి పొలం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్‌లోని గొర్ల అనిల్, కుమార్ సోదరులది. వీరికి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. బావి ఆధారంగా సాగు చేస్తారు. నాలుగు ఎకరాలకు నారు పోయగా నీటి లభ్యత లేకపోవడంతో రెండు ఎకరాల్లో నాటు వేశారు. కొద్దిరోజులు సరిపడా నీరందగా.. [...]యింది. ఫలితంగా రెండు [...]తోంది. [...]ంచగా [...] ఇద్దరే

# గాడ్జిల్లా గండం



ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం ఇలా..

- సెప్టెంబర్ నాటికి మరింత బలపడుతుందన్న నిపుణులు
- 2027లోనూ ప్రభావం ఉంటుందని హెచ్చరిక
- రాష్ట్రంపై తీవ్ర ప్రభావం.. 45 రోజులైతున్నా పెద్ద వానల్లేవ్
- 33% వర్షపాత లోటు.. అత్యధికంగా హనుమకొండలో 66%
- మేడ్చల్, వరంగల్, నిజామాబాద్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ 50 శాతానికిపైగానే
- వర్షా ల్లేక మాడిపోతున్న మొలకలు
- ప్రాజెక్టులకూ రాని వరద..
- పడిపోతున్న భూగర్భజలాలు..
- 40 డిగ్రీలకు చేరువవుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, వెలుగు:** 'గాడ్జిల్లా' కమ్ముకొస్తున్నది. వర్షాలను మింగేసి సాగు, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపనున్నది. ఈ సూపర్ ఎల్‌నినో సెప్టెంబర్ నాటికి మరింత బలపడుతుందని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థలు వార్నింగ్ ఇచ్చాయి. ఆ సూపర్ ఎల్‌నినోకి 'గాడ్జిల్లా' అని బ్రిటన్ వాతావరణ సంస్థ పేరు పెట్టింది. మామూలుగా తుఫాన్లకు పేర్లు పెట్టడం సహజం. కానీ, చరిత్రలో ఇప్పటిదాకా వచ్చిన ఎల్‌నినోలకు ఎలాంటి పేర్లూ పెట్టలేదు. ఇప్పుడు కమ్ముకొస్తున్న ఆ సూపర్ ఎల్‌నినో గండం.. తీవ్రంగా ఉంటుందని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. 1870ల్లో వచ్చిన ఎల్‌నినోకు మించి ఉంటుందని వార్నింగ్ ఇస్తున్నారు. దేశాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేస్తుందని, ప్రపంచంలోని కోట్లాది మందిని ఆహార సంక్షోభంలోకి నెట్టేస్తుందని చెబుతున్నారు. అందుకే ఇప్పుడొస్తున్న సూపర్ ఎల్‌నినోను అత్యంత క్రూరమైన 'గాడ్జిల్లా' అని పిలవాలని బ్రిటన్ వాతావరణ సంస్థ సూచించింది. ఆ గాడ్జిల్లా ఎఫెక్ట్ మన రాష్ట్రం సహా ప్రపంచమంతా కనిపిస్తున్నది. రాష్ట్రంలో వర్షాల్లేక ఇప్పటికే లక్షల ఎకరాల్లో వేసిన మొలకలు ఎండిపోతున్నాయి. నేలల్లో తడి లేక విత్తులు మొలకెత్తట్లేదు. రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభమై 45 రోజులు దాటినా వర్షాల జాడ కనిపించట్లేదు. ఫలితంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి.. రాష్ట్రంలో 33% లోటు వర్షపాతం నమోదైంది.

**వచ్చే ఏడాది కూడా ఎఫెక్ట్..**

ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో తప్పదని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌వోఏఏ) తేల్చి చెప్పింది. ఆగస్టు చివరి వారం లేదా సెప్టెంబర్ మొదటి వారం నాటికి సూపర్ ఎల్‌నినోగా మారేందుకు 83 శాతం అవకాశం ఉందని స్పష్టం చేసింది. అంతేకాదు.. ఈ గాడ్జిల్లా 2027లోనూ కమ్మేస్తుందని తేల్చి చెప్పింది. అందుకు 97 శాతం అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఇటు ప్రపంచ వాతావరణ సంస్థ నైరుతి పసిఫిక్ మహా సముద్రంలో జలాలు తీవ్రంగా వేడెక్కాయని వెల్లడించింది. అంతేగాకుండా.. ఎసిడిక్‌గా మారుతున్నాయని తెలిపింది. మిగతా 2లో





# మట్టిలోనే మాడుతున్నాయి

- ఒకటి, రెండు వానలకే విత్తనాలు వేసిన రైతులు
- వర్షా లు లేక పొడైపోయిన విత్తనాలు
- లబోదిబోమంటున్న రైతన్న
- సరిపడా వర్షా లు కురిసిన తర్వాతే విత్తుకోవాలంటున్న వ్యవసాయ అధికారులు


తాంసీ మండలం బండల్ నాగపూర్‌లో దుబ్బలోనే పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు

**ఆదిలాబాద్, వెలుగు:** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు ఆలస్యమవుతున్నాయి. అయితే కురిసిన ఒకటి, రెండు చిన్నపాటి వానలకే సంబురపడ్డ ఆదిలాబాద్ రైతులు కొద్ది రోజుల క్రితమే పత్తి విత్తనాలు వేసుకున్నారు. జూన్ రెండో వారం రాగానే ఎలాగైనా వర్షాలు కురుస్తాయనే ఆశతో ఆదిలాబాద్ రూరల్, జైనథ్, బేల, తాంసి, భీంపూర్, తలమడుగు, బోరజ్, బజార్‌హత్నూర్, గుడిహత్నూర్, బోథ్ మండలాల్లోని 20 శాతం మంది రైతులు పత్తి విత్తనాలు దుబ్బలోనే విత్తుకున్నారు. తొలకరిత వర్షాలు కురుస్తాయని విత్తుకున్న వారి ఆశలు అడియాశలయ్యాయి. జూన్ మొదటి వారంలో విత్తుకున్న విత్తనాలు మొలకెత్తకుండానే పొడైపోయాయి. దీంతో మరోసారి విత్తుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా రైతులపై పెట్టుబడి భారం పడుతోంది.

**4.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు**

ప్రస్తుతం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అప్పుడప్పుడు ఎక్కడో ఒకచోట గాలిదుమారంతో మోస్తారు వర్షం కురుస్తోంది. [...] తొందరపడి చాలా మంది రైతులు పత్తి విత్తనాలు వేస్తున్నారు. పది రోజుల క్రితం దుబ్బలోనే పత్తి విత్తనాలు వేసిన రైతులు వర్షాలు పడాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో కొంత మంది స్ప్రింకర్ల ద్వారా నీటిని అందిస్తూ మొక్కలకు జీవం పోసే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 4.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతోంది. ఇప్పటికే దాదాపు 20 శాతం మంది రైతులు పత్తి విత్తనాలు వేసుకున్నట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో విత్తనాలు విత్తుకోవడం మంచిది కాదని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

**తేమశాతం ఉంటేనే వేయాలి**

తేలికపాటి వర్షాలకే రైతులు తొందరపడి విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కొద్దిపాటి వర్షానికి విత్తనాలు మొలకెత్తినా ఆశించిన వర్షాలు పడితేనే మొలక ఎదిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. జిల్లాలో కనీసం 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైతేనే విత్తనాలు వేసుకోవాలని చెబుతున్నారు. జూలై 15 వరకు పత్తి విత్తనాలు వేసుకోవచ్చని, వర్షాలు ఆలస్యమైతే పప్పు దినుసులు సాగు చేయాలంటున్నారు. తేలికపాటి వర్షాలు కురిసి 35 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైతేనే సాగుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**8 ఎకరాల్లో పత్తి విత్తుకున్నా..**

తొలకరి వర్షానికి 8 ఎకరాల్లో పత్తి విత్తనాలు వేసుకున్నాం. వర్షాలు ఆలస్యం కావడంతో చాలా మట్టుకు విత్తనాలు మొలకెత్తలేదు. మళ్లీ విత్తనాలు వేసుకునే పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా వర్షాలు తొందరగా కురిసేవి. తొలకరిలో వేసిన విత్తనాలు మొలకెత్తేవి. ఈఏడాది మాత్రం వర్షం పడక నష్టపోయాం.

**– రవి, బండల్ నాగపూర్ రైతు**

# సాక్షి

# అన్నదాత .. కన్నీటి వెత[...]

## రాలని చినుకు.. సాగని అర[...]

- అడుగంటుతున్న వ్యవసాయ బావులు, ఎత్తిపోతున్న బోర్లు
- ముదురుతున్న వరినార్లు, ఎండిపోతున్న పంటలు
- వాడిపోతున్న పత్తి.. మరో వైపు విద్యుత్ కోతలు
- ఉమ్మడి జిల్లాలో ఆందోళనకరంగా రైతుల పరిస్థితి

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్


శంకరపట్నం మండలం కన్నాపూర్‌లో నీరు అందక ఎండుతున్న వరినారు

కార్తెలు కరుగుతున్నాయి. కాలం వెక్కిరిస్తోంది. వర్షాకాలం ప్రారంభమై నెల గడిచిపోయింది. [...]కరితో మురిపించిన వరుణుడు మళ్లీ తొంగి చూడకపోగా.. కోటి ఆశలతో వరినార్లు పోసిన రై[...] దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మడుల్లోనే నార్లు ముదిరిపోతుండగా.. వ్యవసాయబావులు, [...] ఉన్నవారు ధైర్యం చేసి నాటు వేస్తే.. అప్రకటిత విద్యుత్ కోతలు షాక్‌నిస్తున్నాయి. పొలానికి [...]దాల్సిన సమయంలో కరెంటు కోతలతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కొన్ని ప్రాంత[...] బోర్లు, బావుల్లో సరిపడా నీరులేక పంటపొలాలు బీటలు వారుతున్నాయి. పత్తి మొక్కలు చి[...] లేక వాడిపోతుండగా.. ఎల్‌నినో, భూమిలో ఉష్ణోగ్రతల కారణంగా బోరుబావులు వట్టి[...]న్నాయి. వ్యవసాయ బావులు అడుగంటుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వానాక[...] సాగు ఆరంభంలోనే రైతులను కన్నీరు పెట్టిస్తుండగా.. పెట్టుబడి రావడం కూడా కష్టమేనని [...]వన వ్యక్తం చేస్తున్నారు. మరోవారం రోజుల్లో వర్షాలు కురవకుంటే పరిస్థితి మరింత దయనీ[...]గా మారుతుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాపై ఎల్‌నినో ప్రభావ[...] [...]తులు పడుతున్న సాగు కష్టాలపై 'సాక్షి' గ్రౌండ్ రిపోర్ట్..!!

- మరిన్ని కథనాలు 8లో

వాననీటిని ఒడిసిపట్టేందుకు

# తెలంగాణ జలసిరి!

## 'ఎల్‌నినో' దృష్ట్యా వర్షపు నీటి సంరక్షణపై ప్రభుత్వం ఫోకస్

**ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. పడే ప్రతి వాన చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'జల సంచాయ్–జన భాగీదారి' నినాదంతో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ వర్షపు నీటి సంరక్షణ ఉద్యమాన్ని విస్తృతంగా చేపట్టింది. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, ప్రతి పొలంలో పంట కుంటలు, గ్రామాల్లో ఊట కుంటల ఏర్పాటుతో భవిష్యత్తు నీటి అవసరాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.**



- ఇంటింటికీ ఇంకుడు గుంతలు.. పొలాల్లో పంట కుంటల ఏర్పాటుకు ప్రోత్సాహం
- 'జల సంచాయ్ – జన భాగీదారి' పేరుతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలను పెంచి నీటి ఎద్దడిని తట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ జలసిరి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో ఉండబోవని అధికారులు చెబుతున్నారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో భూమిపై పడే ప్రతి వాన చుక్కను ఒడిసిపట్టేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కసరత్తు చేస్తోంది. 'జల సంచాయ్ - జన భాగీదారి (నీటిని పొదుపు చేద్దాం.. జనమంతా భాగస్వామ్యం అవుదాం)' అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. పట్టణాలు, గ్రామాల్లో కురిసిన వర్షపు నీరు వృథాగా డ్రైనేజీల్లోకి పోకుండా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. వర్షపు నీటిని భూమిలోకి పంపడం ద్వారా భూగర్భ జలాలు రీచార్జ్ అవుతాయని, దీనివల్ల వేసవిలో కూడా బావులు, బోర్లు ఎండిపోకుండా ఉంటాయని అధికారులు వివరిస్తున్నారు.

**పొలాల్లో పంట కుంటలు..**

వ్యవసాయ భూముల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు 'ప్రతి పొలానికి పంట కుంట' అనే విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పొలంలో ఒక మూలన కుంట తవ్వడం ద్వారా వర్షపు నీరు అక్కడ నిల్వ ఉంటుంది. ఇది భూమిలో తేమను కాపాడటమే కాకుండా, అత్యవసర సమయంలో పంటలకు ప్రాణవాయువులా మారుతుంది. గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాలు, వాలు ప్రాంతాల్లో ఊట కుంటలను నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. అడవి నుంచి లేదా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటిని అక్కడికక్కడే ఆపి, భూమిలోకి ఇంకేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ఊరు చుట్టూ నీటి నిల్వలు పెరిగితే గ్రామం పచ్చదనంతో కళకళలాడుతుందని ప్రభుత్వం చెబుతోంది. నీటి సంరక్షణ చర్యల వల్ల కలిగే ప్రయోజనాలను పోస్టర్ ద్వారా ప్రభుత్వం వివరిస్తోంది. నీటి మట్టం పెరిగి బోర్లు, బావులు నిరంతరం పోస్తాయని.. చెట్లు పెరిగి, పంటలు సమృద్ధిగా పండుతాయని అవగాహన కల్పిస్తోంది. నీటి లభ్యత పెరిగితే పర్యావరణం బాగుంటుందని, మన ఆరోగ్యానికి, భవిష్యత్తుకు మేలు చేస్తుందని ఆఫీసర్లు పేర్కొంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నేతృత్వంలో సాగుతున్న ఈ 'జల సంరక్షణ' ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆఫీసర్లు కోరుతున్నారు. 'నీటి సంరక్షణే మన సంరక్షణ' అని గుర్తు చేస్తూ.. రేపటి తరం కోసం నీటిని పొదుపు చేయాలన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.



# ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేలా కార్యాచరణ

- జల సంరక్షణే లక్ష్యంగా పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు
- నేడు అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు
- రానున్న మూడు నెలల్లో 9.60 లక్షల ఇంకుడుగుంతలు, 25 వేల పంట కుంటల నిర్మాణం



**హైదరాబాద్, వెలుగు:** ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. వీబీజీ రామ్ జీ పథకం కింద రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడంతోపాటు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపడుతోంది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్ ఉన్నతాధికారులతో కలిసి సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత రాకుండా చూసేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 నాటికి మొత్తం 12 కోట్ల పని దినాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశ కింద అక్టోబర్ వరకు 4.5 కోట్ల పని దినాలను సృష్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించి భూగర్భ జలాలను పెంచడానికి రానున్న మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున జల సంరక్షణ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా 9.60 లక్షల ఇంకుడు గుంతలు (సోక్ పిట్లు), 25,000 పంట కుంటలు (ఫాం పాండ్స్), 5,000 ఊట కుంటలు (పెర్కోలేషన్ ట్యాంకులు), 5,000 బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. ప్రతి గ్రామంలో ఇళ్ల వద్ద సోక్ పిట్లు, సాగు భూముల్లో పంట కుంటలు, వర్షపు నీటిని నిల్వ చేసే పెర్కొలేషన్ ట్యాంకులు నిర్మించడం ద్వారా ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ పంచాయతీ స్థాయి వరకు ఉన్నతాధికారులకు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అవసరమైతే మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో పనులు వేగంగా ప్రారంభమయ్యేలా కలెక్టర్లు, సంబంధిత అధికారులు నేరుగా పర్యవేక్షించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.



సాక్షి

# ఈ వారం వానలు అంతంతే..!

**నైరుతి సీజన్ రెండో నెల కూడా లోటు వర్షపాతమే**

- ఎల్‌నినో ప్రభావం... అనుకూలించని వాతావరణం
- జూన్‌లో 12%లోటు, జూలైలో ఇప్పటివరకు 49% లోటు
- రానున్న వారం రోజులు చిరుజల్లులు, తుంపర వానలే..



**సాక్షి, హైదరాబాద్:** నైరుతి సీజన్ రెండో మాసం కూడా వర్షాభావ పరిస్థితులే నమోదవుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలకు ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతమే కనిపిస్తోంది. సాధారణంగా జూన్‌లో పెద్దగా వర్షాలు కురవకున్నా జూలై రెండో వారం నుంచి రుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో వానలు ఊపందుకుంటాయి. కానీ ఈసారి నైరుతి సీజన్‌లో వానల నమోదు లోటులో ఉంది. ఎల్‌నినో పరిస్థితులున్నప్పటికీ జూన్, జూలై నెలల్లో వానలు సాధారణ స్థితిలో నమోదవుతాయని ఐఎండీ ముందస్తు అంచనాల్లో ప్రకటించినప్పటికీ... వరుసగా రెండు నెలలు లోటు వర్షపాతమే నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా జూన్‌లో 12శాతం లోటు వర్షపాతం నమోదు కాగా... ఈనెల 20 నాటికి 49 శాతం లోటు నమోదు కావడం... ఈ వారాంతం వరకు కూడా వర్షాలు కురిసే పరిస్థితులు కనిపించడం లేదని నిపుణులు చెబుతున్న ప్రకటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

**సగటున 31 శాతం లోటు**

ఎల్‌నినో ప్రభావం మే నెల నుంచే ఉంది. మేలో ఒక్కరోజు కూడా చినుకు రాలలేదు. సాధారణంగా హైదరాబాద్ సమీప జిల్లాలతోపాటు వివిధ ప్రాంతాల్లో నైరుతి సీజన్‌కు ముందే అడపాదడపా వర్షాలు కురుస్తుంటాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. మేలోనే కాకుండా జూన్ నెల మొత్తంగా అధిక ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్ర రూపం దాల్చిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. జూన్‌లో 13.03 సెం.మీ. వర్షపాతానికిగాను 11.53 సెం.మీ. నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 12శాతం లోటు నమోదైంది. జూలైలో ఇప్పటివరకు 14.01 సెం.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా... కేవలం 7.16 సెం.మీ. నమోదైంది. సాధారణం కంటే 49 శాతం లోటు నమోదైంది. నైరుతి సీజన్‌లో ఇప్పటివరకు 27.04 సెం.మీ. సగటు వర్షపాతానికి గాను 18.69 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా సగటు సాధారణ వర్షపాతం కంటే 31 శాతం లోటు నమోదైనట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ అధికారులు చెబుతున్నారు. వానలు సాధారణం కంటే తక్కువగా కురవడం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనలో పడేసింది. వరి నాట్లు, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగుపై ఈ ప్రభావం తీవ్రంగానే ఉంది. ఇప్పటికే విత్తనాలు వేసిన ప్రాంతాల్లో వానల కోసం ఎదురు చూస్తున్నారు. కొన్నిచోట్ల విత్తనాలు భూమిలోనే మాడిపోయాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల వర్షాల కోసం ఎదురుచూస్తూ సాగు పనులను వాయిదా వేసుకున్నారు.

**బలమైన ఉపరితల గాలులు**

రాష్ట్రంలో వాతావరణం కాస్త చల్లబడ్డప్పటికీ... వానలు మాత్రం కురవడం లేదు. దట్టమైన వర్ష మేఘాలు ఏర్పడటం లేదు. ఎల్‌నినో ప్రభావంతోపాటు అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో బలమైన అల్పపీడన వ్యవస్థలు ఏర్పడకపోవడంతో వానలు చాలా పరిమితంగానే కురుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో మేఘాలు ఏర్పడుతున్నప్పటికీ... బలమైన ఉపరితల గాలుల ప్రభావంతో ఆయా మేఘాలు వేగంగా చెదిరిపోతున్నాయి. రాష్ట్రంపై దిగువ ట్రోపోస్ఫియర్‌లో వేగంగా వీస్తున్న ఉపరితల గాలులు తేమను నిలువనివ్వకపోవడం వల్ల ఉరుములు, భారీ వర్షాలకు అనుకూల వాతావరణం ఏర్పడటం లేదు. గత పక్షం రోజులుగా రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంది. దట్టమైన మేఘాలు ఏర్పడిన ప్రాంతాల్లో వర్షం వస్తుందని భావించినా... ఆ పరిస్థితి నిమిషాల వ్యవధిలో మారిపోతోంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం, రాష్ట్రంలో గణనీయమైన వర్షాలు కురవాలంటే బంగాళాఖాతంలో బలమైన అల్పపీడనం లేదా ఉపరితల ఆవర్తనం ఏర్పడి తెలంగాణ వైపు కదలాలి. అలాంటి వ్యవస్థ ఏర్పడే వరకు నైరుతి రుతుపవనాలు బలపడే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఈ వారంలో అలాంటి పరిస్థితి కనిపించకపోవడంతో లోటు వర్షపాతం కొనసాగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఆరుతడి వైపు అన్నదాత!

## ఎల్‌నినో ఎఫెక్ట్‌తో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు

- పనిచేసిన ప్రభుత్వ ప్రచారం.. వాతావరణశాఖ హెచ్చరికలు
- గణనీయంగా తగ్గుతున్న వరి సాగు
- ఆ స్థానంలో మక్క, జొన్న, పప్పులు, నూనె గింజలు



ఎల్‌నినోపై

# ఉమ్మడి జిల్లాలవారీగా స్పెషలాఫీసర్లు

- ఐఏఎస్‌లను నియమించిన ప్రభుత్వం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితుల (ఎల్‌నినో) నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలవారీగా పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆదివారం సీఎస్ సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌కు జయేశ్ రంజన్, రంగారెడ్డికి వికాస్ రాజ్, కరీంనగర్‌కు బెన్హర్ మహేశ్ దత్ ఎక్కా, మెదక్‌కు ఏ వాణీ ప్రసాద్, నిజామాబాద్‌కు యోగితా రాణా, నల్గొండకు హరిచందన దాసరి, ఆదిలాబాద్‌కు ఇలంబర్తి, వరంగల్‌కు ఏ శ్రీదేవసేన, మహబూబ్‌నగర్‌కు వీపీ గౌతం, ఖమ్మం జిల్లాకు అనుదీప్ దురిశెట్టిని కేటాయించారు. వీరంతా తమకు కేటాయించిన జిల్లాల్లో వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాలు, తాగునీటి లభ్యత, వ్యవసాయ, ఉద్యాన పంటల పరిస్థితి, విద్యుత్ సరఫరాలాంటి అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయం జరిగేలా చూడాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేక అధికారులు జులై 20న తమకు కేటాయించిన ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి, జిల్లా ఇన్‌చార్జి మంత్రుల నేతృత్వంలో జరిగే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, తాగునీటి బడ్జెట్, పశుగ్రాసం లభ్యతపై సమగ్రంగా చర్చించి దిశానిర్దేశం చేయనున్నారు. జిల్లా స్థాయి సమీక్షలు ముగిసిన వెంటనే సీఎం ఈ ప్రత్యేక అధికారులు, మంత్రులతో కలిసి రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.


Latitude: 18.640698
Longitude: 78.574436
Elevation: 77.59 m
Accuracy: 5.0 m
Time: 07-03-2026 08:30
Note: devakapet


ఆరు తడి పద్ధతి లో వరి సాగు

# మోనోకల్చర్ మరియు నిరంతర నీటి నిల్వ తెస్తున్న ముప్పు

**60 లక్షల లీటర్లు**



1 ఎకరాకు. వరి పండించడానికి కిలోకు దాదాపు 5000 లీటర్ల నీరు ఖర్చవుతోంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.



**450% పెంపు**

గత పదేళ్లలో వరి, పత్తి సాగు విపరీతంగా పెరిగిపోయి, నేలలో పోషకాలు నశించి, నైట్రేట్ కాలుష్యం తీవ్రమైంది.




**13,560 కిలోలు**

ఒక ఎకరాకు ఉత్పత్తి అవుతున్న గ్రీన్‌హౌస్ ($CO_2$ సమాన) వాయువుల ఉద్గారాలు.

NotebookLM

# నిరంతర నీటి నిల్వ ఒక అపోహ మాత్రమే





**ఊపిరాడక చనిపోతున్న నేల:**
ఎల్లప్పుడూ నీరు నిల్వ ఉంచడం వల్ల నేలలో ఆక్సిజన్ తగ్గిపోయి, వేర్లు లోతుగా పెరగవు. మొక్కకు బలం తగ్గుతుంది.

**మీథేన్ గ్యాస్ ఉత్పత్తి:**
మురిగిన వాతావరణంలో హానికరమైన బ్యాక్టీరియా పెరిగి, భూతాపాన్ని పెంచే మీథేన్ వాయువును భారీగా విడుదల చేస్తుంది.

**లవణాల పేరుకుపోవడం:** నీరు ఆవిరైన ప్రతిసారీ, ఉపరితలంపై లవణాలు (ఉప్పు) పేరుకుపోయి, నేల చౌడుబారుతుంది.

NotebookLM


# పరిష్కారం: ప్రత్యామ్నాయ తడి - ఆరబెట్టే పద్ధతి (AWD)




ఇది ఒక ఇరిగేషన్ షెడ్యూలింగ్ టెక్నిక్. దీనివల్ల నీరు ఆదా అవ్వడమే కాకుండా, మొక్కల వేర్లు బలంగా పెరుగుతాయి. ఇతర వ్యవసాయ పద్ధతులు మార్చాల్సిన అవసరం లేదు.

NotebookLM

# WHERE DOES AWD WORKS?







# పాత పద్ధతి vs కొత్త పద్ధతి (AWD)

| పరిమాణం | Continuous Flooding (పాత పద్ధతి) | AWD పద్ధతి |
|---|---|---|
| నీటి వినియోగం | 100% వృధా. | 30% వరకు నీటి ఆదా. |
| వేర్ల వాతావరణం | తక్కువ లోతు, ఆక్సిజన్ ఉండదు. | ఆక్సిజన్ పుష్కలం, వేర్లు బలంగా, లోతుగా పోతాయి. |
| గ్రీన్‌హౌస్ వాయువులు | అధిక మీథేన్ విడుదల. | మీథేన్ ఉద్గారాలు 50% తగ్గింపు. |
| పురుగుల దాడి | దోమలు, పురుగుల బెడద ఎక్కువ. | దోమలు, తెగుళ్లు దరిచేరవు. వాతావరణం పొడిగా ఉంటుంది. |

# మీ పొలంలో నీటిని కొలిచే సాధనం: పానీ పైపు (పరిశీలన గొట్టం)

**Material:** PVC ప్లాస్టిక్ పైపు, వెదురు, లేదా వాటర్ బాటిల్ ఉపయోగించవచ్చు (ఖర్చు మీటరుకు రూ. 40 - రూ. 200).

**Total Length:** మొత్తం పొడవు 30 సెం.మీ (12 అంగుళాలు).




**Diameter:** వెడల్పు 10-15 సెం.మీ.

**Perforations:** కింది 15 సెం.మీ భాగంలో మాత్రమే రంధ్రాలు వేయాలి.


**Holes:** ఒక్కో రంధ్రం 5 మి.మీ పరిమాణంలో, 2 సెం.మీ దూరంలో ఉండాలి.

**ఈ గొట్టం ద్వారా నేల లోపల ఎంత తేమ ఉందో మన కంటితో చూసి తెలుసుకోవచ్చు.**

NotebookLM

# పానీ పైపును పొలంలో ఎలా అమర్చాలి?

1. సరైన స్థలం ఎంపిక: గట్టు నుండి 1 మీటరు లోపల, పొలంలో ఎత్తుపల్లాలు లేని సమతలంగా ఉన్న చోట గొట్టాన్ని పాతాలి.





2. మట్టి తొలగింపు: నేలలో 15 సెం.మీ లోతుకు మాత్రమే గొట్టాన్ని దించాలి. (పైన 15 సెం.మీ గొట్టం కనిపిస్తూ ఉండాలి).




3. లోపల శుభ్రం చేయడం: గొట్టం లోపల ఉన్న మట్టిని చేత్తో లేదా కర్రతో పూర్తిగా తీసివేయాలి. రంధ్రాలు పూడిపోకుండా చూసుకోవాలి.




4. జాగ్రత్త! ‘అడుగు పొర’ (Plow pan) ను ఎట్టి పరిస్థితుల్లోనూ పగలగొట్టదు. పగులగొడితే నీరు త్వరగా కిందికి ఇంకిపోతుంది.




NotebookLM

# AWD పంట కాలచక్రం మరియు నీటి యాజమాన్యం




**మొదటి 2 వారాలు (నాటిన తర్వాత):**
2-3 సెం.మీ లోతులో పల్చగా నీరు నిల్వ ఉంచాలి (కలుపు నివారణ మరియు మొక్కలు నిలదొక్కుకోవడానికి).


**ఆ తర్వాత నుండి పూత దశ వరకు (AWD దశ):**
పానీ పైపులో నీటి మట్టం 15 సెం.మీ లోతుకు పడిపోయే వరకు ఆరబెట్టాలి. అప్పుడు మాత్రమే మళ్లీ 5 సెం.మీ ఎత్తులో తడి ఇవ్వాలి. ఈ చక్రాన్ని పదేపదే చేయాలి.

**కోతకు ముందు:**
పంట కోయడానికి 7 నుండి 14 రోజుల ముందు నీరు పెట్టడం పూర్తిగా ఆపివేయాలి.

# కేవలం నీరు మాత్రమే కాదు, నేల సారాన్ని పెంచాలి

**బయోమాస్ (Biomass):**
పచ్చిరొట్ట ఎరువులు,
కవర్ క్రాప్స్ (జనుము, జీలుగ).

**జంతువుల ఎరువులు (Animal Manure):**
పశువుల పేడ, కోళ్ల ఎరువు.





**సేంద్రియ పదార్థాలు (Composts):**
వర్మీ కంపోస్ట్, నాడెప్ కంపోస్ట్

**సూక్ష్మజీవుల ద్రావణాలు (Microbial):**
జీవామృతం, ఘన జీవామృతం,
బయో ఫర్టిలైజర్లు
(అజోటోబాక్టర్, రైజోబియం).

**రసాయన ఎరువుల (యూరియా) వాడకాన్ని తగ్గించి, నేలలోని సూక్ష్మజీవులకు ప్రాణం పోయండి.**






# మీ పొలంలో AWD ని ప్రారంభించేందుకు చెక్-లిస్ట్

- ✓ నాట్లు వేసిన రెండు వారాల వరకు పొలంలో పల్చగా నీరు ఉంచండి.
- ✓ ఎత్తుపల్లాలు లేని స్థలంలో 15 సెం.మీ లోతుకు 'పానీ పైపు' పాతండి.
- ✓ పైపులో నీటి మట్టం కిందకు వెళ్లేవరకు వేచి చూసి, ఆ తర్వాతే 5 సెం.మీ తడి ఇవ్వండి.
- ✓ ఎరువులను (N) నేల ఆరిన తర్వాత మాత్రమే చల్లండి.
- ✓ పూత దశకు ముందు మరియు వెనుక కచ్చితంగా 5 సెం.మీ నీరు ఉంచండి.
- ✓ పచ్చిరొట్ట, జీవామృతం ఉపయోగించి నేల సారాన్ని పెంచుకోండి.

# Rice Regenerative Agriculture Impact (2024–26)

- Enhanced **Nitrogen Use Efficiency (NUE)** (64% – 82%)
- 3000 + acres stubble burning prevented and crop residuals are incorporated in soil.
- **Improved water use and Irrigation Efficiency:** Daily irrigation eliminated (reduced no of irrigations & time / Irrigation)
- Reduced **synthetic Agro chemicals**
- **Diversification** through Bund cropping
- Lower BPH & BLB incidence, grain weight is high compared with conventional

## 1125

**Farmers Engaged**
across **36 Villages**
in Nizamabad district

## 5200

**Acres**
covered under regenerative rice cultivation practices


## 28%

**Water Savings**
Reduction from continuously-flooded baseline

## 3.36 $tCO_2e$ / ha


**GHG Emissons Reduction**
Emissions reduction per hectare per year.

# Impact on GHG Emissions and Stubble Burning




**-74%** Drop in burn detection, Rabi '24-'25 → Rabi '25-'26
**Straw burning kept declining even as monitored area tripled**

The pilot interventions on sustainable crop residue management contributed to the Government of Telangana's decision to ban stubble burning statewide, with a penalty of ₹5,000 imposed on violators, marking a significant policy shift toward environmentally sustainable agriculture.




## Key methodologies

- Tier 2 approach with country-specific IPCC values, per Gold Standard methodology
- Straw incorporated as organic amendment; burning reduces straw incorporation
- Nitrogen fertiliser rates held equal across baseline and project scenarios
- $CO_2$ emissions treated as negligible

*Looking ahead: GHG accounting will transition from country-level to region-specific (Telangana) IPCC emission factors, improving accuracy.*